పారిశుద్ధ్య సమస్య పరిష్కరించాలి

- డ్రెయినేజీల్లో పూడిక తీయాలి
- కుక్కలు, కోతుల బెడదను అరికట్టాలి
- 'సాక్షి' ఫోన్ ఇన్‌లో సమస్యలు తెలిపిన మిర్యాలగూడ ఎమ్మెల్యే, పట్టణ వాసులు


'సాక్షి' ఫోన్‌ఇన్‌లో ప్రశ్నలకు సమాధానం ఇస్తున్న కమిషనర్ యూసుఫ్

మిర్యాలగూడ టౌన్ : 'మిర్యాలగూడ మున్సిపాలిటీలోని పలు వీధుల్లో పారిశుద్ధ్య వ్యవస్థ మారడంతో దోమలు ఇళ్లలోకి వస్తున్నాయి. పల కాలనీల్లో చెత్తా చెదారం రోజు తొలగించకపోవడంతో పేరుకుపోయి దుర్వాసన వస్తుంది. అంతేగాక పలు కాలనీలో చెత్తసేకరణ వాహనాలు వెళ్లడం లేదు. డ్రెయినేజీల్లో పూడిక తీయడం లేదు. పలు కాలనీల్లో వీధిలైట్లు వెలగడం లేదని, కోతులు, కుక్కల బెడద విపరీతంగా ఉందని' ఇలా పలు సమస్యలు మున్సిపల్ కమిషనర్‌కు విన్నవించుకున్నారు. శనివారం 'సాక్షి' నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ ప్రజల నుంచి వచ్చిన వినతులను విని నోటు చేసుకొని వాటికి సమాధానాలు చెప్పారు.

ప్రశ్న : వాసవినగర్ రోడ్డు నంబర్ –3లో డ్రెయినేజీ జామ్ కావడంతో విపరీతంగా దోమలు ఇళ్లలోకి వస్తున్నాయి. ఈ విషయంపై అధికారులకు గతంలో చెప్పినా స్పందించ లేదు.

– రాజశేఖర్‌రెడ్డి, వాసవినగర్

కమిషనర్ : ఈ సమస్యపై తక్షణమే పారిశుద్ధ్య కార్మికుల ద్వారా డ్రెయినేజీకి అడ్డుపడిన వాటిని తొలగిస్తాం.

ప్రశ్న : విద్యానగర్‌లో కొన్ని రోజులుగా చెత్తాచెదారం తొలగించకపోవడంతో పాటు వాహనాలు కూడా రావడం లేదు. తక్షణమే ఈసమస్యను పరిష్కరించాలి.

– సత్యనారాయణ, హౌసింగ్‌బోర్డు

కమిషనర్ : శానిటరీ విభాగం సిబ్బందికి తెలియజేసి సమస్యను త్వరగా పరిష్కారమయ్యే విధంగా చూస్తాం.

ప్రశ్న : బంగారుగడ్డ– గీతామందిర్ మధ్య ఉన్న ప్రధాన వరద కాల్వపై బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు కానీ పనులు చేపట్టలేదు. ఇంకా ఎప్పుడు బ్రిడ్జీ పూర్తి చేస్తారో చెప్పండి

– కౌన్సిలర్ జావీద్, సత్యం, మరో పది మంది, బంగారుగడ్డ

కమిషనర్ : వరద కాల్వపై బ్రిడ్జి నిర్మాణం విషయం ఇంజనీరింగ్ సెక్షన్‌కు తెలియజేస్తా. ఈ సమస్య పరిష్కారం ఎందుకు కాలేదో తెలుసుకుంటాను.

ప్రశ్న : బంగారుగడ్డ, ముత్తిరెడ్డికుంట, సుందర్‌నగర్, కలాల్‌వాడ, ప్రకాశ్‌నగర్‌లలో కుక్కల బెడద అధికంగా ఉంది. చిన్న పిల్లలు రోడ్డుపైకి వస్తే వెంబడిస్తున్నాయి.

– ఎస్‌కె జానీ, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సత్యం, శ్రీను, అశోక్

కమిషనర్ : కుక్కలను చంపే హక్కు లేదు. యాంటీబర్త్ కంట్రోల్‌కు కుక్కలను అప్పగించి ఫ్యామిలీ ప్లానింగ్ చేయించాలి. ఈ విషయంపై కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్తాను.

ప్రశ్న : సీతారాంపురం, బంగారుగడ్డ, ఇస్లాంపురం, జనతా రైస్‌మిల్లు తదితర ప్రాంతాల్లో చెత్తను తీసుకెళ్లడం లేదు. ఖాళీ స్థలాల్లో చెత్త వేస్తున్నారు. దీంతో పాములు, తేళ్లు, విషపు పురుగు ఇళ్లలోకి వస్తున్నాయి.

– హైమద్, సులేమాన్, జానీ, నర్సింహా చారి

కమిషనర్ : ఈ విషయంపై సంబంధిత అధికారి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తాం.

ప్రశ్న : 9వ వార్డు ప్రకాశ్‌నగర్‌లో ఉన్న కమ్యూనిటీ హాల్‌కు ప్రహరీ లేదు. అంతేగాక చెట్లు విపరీతంగా పెరిగడంతో ఇబ్బందిగా ఉంది. ఈ విషయంపై ప్రజాపాలనలో కూడా ఫిర్యాదు చేశా.

– నాగరాజు, ప్రకాశ్‌నగర్

కమిషనర్ : ఈ విషయంపై వెంటనే శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు చెప్పి పరిష్కరిస్తా. కానీ కాంపౌండ్ వాల్ నిర్మాణం అంటే ఈ విషయాన్ని కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లాల్సి ఉంటుంది.

ప్రశ్న : బంగారుగడ్డలో వీధిలైట్లు లేవు. ప్రస్తుతం 7 విద్యుత్ లైట్లు వేయించాలి

– గిరి, బంగారుగడ్డ

కమిషనర్ : ప్రస్తుతం ప్రతి వార్డుకు విద్యుల్ లైట్లు ఇవ్వడం జరుగుతుంది. ఈ విషయం విద్యుత్ విభాగానికి తెలియజేసి లైట్లు వేసే విధంగా చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న : సంతోష్‌నగర్ అభ్యాస్ స్కూల్ సమీపంలో రోడ్లపై వర్షపు నీరు నిల్వ ఉంది. డ్రెయినేజీ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

– మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

కమిషనర్ : రోడ్డుపై వర్షపు నీరు లేకుండా జేసీబీ సాయంతో కాల్వ తవ్వి ఆ వర్షపు నీటిని తొలిగిస్తాం.

ప్రశ్న : పదో వార్డు నందివానిగూడెంకు చెత్త బండి రాక పదిరోజులు అవుతుంది. దీంతో చెత్త పేరుకు పోయింది. ఈవిషయంపై ఫోన్‌లో కూడా తెలియాజేశాం. కానీ స్పందించలేదు.

– నిడసనమెట్ల వెంకట్రాములు, నందిపాడు

కమిషనర్ : చెత్త బండి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న : తాళ్లగడ్డలో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణానికి, పైప్‌లైన్‌ల మరమ్మతులకు గుంతను త్వవ్వి 20రోజులు అవుతుంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే పనులు పూర్తి చేయాలి.

– లక్ష్మీనారాయణ, ఒకటో వార్డు

కమిషనర్ : అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ పనులు ప్రస్తుతం పబ్లిక్ హెల్త్ ఆధీనంలో ఉన్నందున ఈ విషయం సంబంధిత అధికారులకు తెలియాజేస్తా.

ప్రశ్న : అశోక్‌నగర్‌లో చాలా రోజుల నుంచి చెత్తను తొలగించడం లేదు. వెంటనే చెత్తను తొలించే విధంగా చర్యల చేపట్టంది

– మురళి యాదవ్

కమిషనర్ : చెత్తను తొలగించేందుకు సంబంధిత సిబ్బందికి తెలియజేసి సమస్యను పరిష్కరిస్తాం.

ప్రశ్న : రెడ్డికాలనీలో కోతుల బెడద అధికంగా ఉంది. రోడ్లపై వెళ్లలేని పరిస్థితి. వెంటనే వాటిని నియంత్రించాలి.

– వెంకటేశ్వర్లు, రాము, రెడ్డికాలనీ, వినోభానగర్

కమిషనర్ : కోతులను పట్టుకునేందుకు కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లి వాటి నియంత్రణకు చర్యలు చేపడుతాం.

క్లుప్తంగా

మున్సిపల్ ఆర్‌ఓ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బదిలీ

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మున్సిపాలిటీ ఉద్యోగులను బదిలీ చేస్తూ శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రస్తుతం మిర్యాలగూడలో రెవెన్యూ అధికారిగా పని చేస్తున్న కళ్యాణి సూర్యాపేటకు బదిలీ కాగా ఆమె స్థానంలో సూర్యాపేట మున్సిపాలిటీలో ఆర్‌ఓగా పని చేస్తున్న జ్ఞానేశ్వరీ మిర్యాలగూడకు బదిలీపై వస్తున్నారు. అదే విధంగా శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్న ఉబ్బపల్లి గోపయ్య జనగాం మున్సిపాలిటీకి బదిలీ కాగా ఆయన స్థానంలో కోదాడ మున్సిపాలిటీలో పని చేస్తున్న దండు శ్రీను మిర్యాలగూడకు బదిలీపై వస్తున్నారు.

యూటీఎఫ్ సభ్యత్వ నమోదు

చింతపల్లి : మండల పరిధిలోని గడియ గౌరారం, తీదేడు, హోమంతాలపల్లి ప్రభుత్వ పాఠశాలలో టీఎస్ యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి కొట్ల యాదగిరి మాట్లాడారు. పెండింగ్‌లోన్న మెడికల్ బిల్లులతో జీపీఎఫ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంజయ్య, సురేందర్, కృష్ణారెడ్డి, హనుమంతు, ఆనంద్‌బాబు, శ్రీరాములు, దేవకుమార్, వెంకటేశం, రాజ్యలక్ష్మి, సువర్ణ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

నిడమనూరు : రైతు బీమాకు దరఖాస్తు చేసుకోని రైతులు ఈ ఆగస్టు 5వ తేదీ వరకు చేసుకోవాలని నిడమనూరు మండల వ్యవసాయ అధికారి మునికృష్ణయ్య శనివారంకోరారు. జూన్ 28వ తేదీ వరకు డిజిటల్ సైన్ కలిగి, కొత్తగా వ్యవసాయ భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు, ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు, రైతు బీమా దరఖాస్తు ఫామ్ లతో సంబంధిత జీరాక్స్ కాపీలు జత చేసి వ్యవసాయ విస్తరణాధికారికి ఆగస్టు 5వ తేదీ లోగా ఇవ్వాలన్నారు. ఇంతకు ముందు రైతు బీమా పథకం కింద అర్హులు అయిన వారి నామిని మృతిచెంది. ఉంటే మార్చుకునే వెసులు బాటు జులై 30వ తేదీ వరకు ఉన్నదని తెలిపారు. అర్హులు అయిన వారు గతంలో రైతు బీమా చేసుకోలేక పోయిన వారు కూడా ఈసారి నమోదు చేసుకోవచ్చని ఏఓ మునికృష్ణయ్య అన్నారు.

చెరువులో విద్యుత్ మోటార్ల తొలగింపు

నిడమనూరు : నిడమనూరు చెరువు నుంచి పొలాలకు నీటిని తరలించడానికి ఒడ్డున ఏర్పాటు చేసుకున్న విద్యుత్ మోటార్లను శనివారం అధికారులు తొలగించారు. చెరువు సమీపంలో వ్యవసాయ పొలాలు ఉన్న రైతులు కొందరు మోటార్లను ఏర్పాటు చేసుకుని పైపుల ద్వారా పొలాలకు నీటిని సరఫరా చేసుకుంటున్నారు. పలువురు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో అధికారులు రైతులకు చెప్పడంతో వారు వాటిని తొలగించుకున్నారు.

మెనూ సక్రమంగా అందించాలి


వంటలను పరిశీలిస్తున్న తహసీల్దార్

చండంపేట : విద్యార్థులకు మెనూ సక్రమంగా అందించాలని తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ లక్ష్మి సూచించారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థుల కోసం వండిన వంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విషజ్వరాలు, ఫుడ్ పాయిజనింగ్ లాంటివి జరగకుండా ముందస్తుగా జాగ్రత్తలు పాటించాలని, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో తహసీల్దార్ మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట ఆర్ఐ నజీర్, ఎస్‌ఓ కవిత ఉన్నారు.

దామరచర్లలో వైద్య శిబిరం

మిర్యాలగూడ : ప్రస్తుత వర్షాకాలంలో దామరచర్ల మండల కేంద్రంలోని ప్రజలు విష జ్వరాల బారిన పడ్డారని స్థానిక కాంగ్రెస్ నాయకుడు గాలం వెంకన్నయాదవ్ ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి స్పందించి శనివారం మండల కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి నాగేశ్వర్‌రావు వైద్య శిబిరంలో రోగులను పరీక్షించి మందులను పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

విద్యార్థులకు బస్‌పాసులు అందజేత

మిర్యాలగూడ టౌన్ : మండలంలోని తుంగపాడు మోడల్ స్కూల్‌లో శనివారం లయన్స్ క్లబ్, చైతన్య జనసేవా సంఘం ఆధ్వర్యంలో 50మంది విద్యార్థులకు బస్‌పాసులను అందజేశారు. ఈ సందర్భంగా చైతన్య జనసేవా సంఘం అధ్యక్షులు సింగు రాంబాబు మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి మంచి ఉన్నత స్థానాలకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గట్టు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు శంకర్‌నాయక్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుజాత ఉన్నారు.

రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

- దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలునాయక్

చందంపేట : రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శనివారం చందంపేట, నేరెడుగొమ్ము మండలాల్లో నిర్వహించిన రైతు సంబరాల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా ఇప్పటికే పలు పథకాలు అమలు చేస్తున్నట్లు గుర్తు చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసినట్లు తెలిపారు. రుణమాఫీ కాని రైతులు ఆందోళన చెందొందని, అర్హులైన వారందరికీ రైతు రుణమాఫి నగదు బ్యాంకులో జమ అవుతుందన్నారు. అంతకుముందు రైతు సంబరాల్లో భాగంగా ఎడ్ల బండిపై రైతులకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జాలె నర్సింహారెడ్డి, కొండ్ర శ్రీశైలంయాదవ్, మండలపార్టీ అధ్యక్షులు లోకసాని కృష్ణయ్య, జర్పుల బద్యానాయక్, నాయకులు ముత్యాలసర్వయ్య, ఏర్పుల గోవిందుయాదవ్, గోసుల అనంతగిరి, బస్వారెడ్డి, కొండల్‌రెడ్డి, పాపానాయక్, మల్లారెడ్డి, మమ్ము పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో చిన్నారులను చేర్పించాలి


వేములపల్లి : దేవతలబావిగూడెంలో అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

వేములపల్లి (మాడుగులపల్లి): అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిదండ్రులు తమ చిన్నారులను పంపించి సద్వినియోగం చేసుకోవాలని అంగన్‌వాడీ టీచర్లు కోరారు. 'అమ్మ మాట– అంగన్‌వాడి బడిబాట' కార్యక్రమంలో భాగంగా శనివారం మాడుగులపల్లి మండలంలోని బొమ్మకల్ దేవతలబావిగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీచర్లు సరిత, వెంకటమ్మ, షబానాబేగం, ఏఎన్‌ఎం ఉమాదేవి, ఆశా మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

బుగ్గబావిగూడెంలో అక్షరాభ్యాసం

వేములపల్లి మండలంలోని బుగ్గబావిగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో 'అమ్మమాట– అంగన్‌వాడి బడిబాట'లో భాగంగా సీడీపీఓ చంద్రకళ చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సునీత, ఏఎన్‌ఎం శైలజ, అంగన్‌వాడి టీచర్లు రోజా, పద్మ, తల్లులు భవాని, చంద్రకళ, సౌజన్య, అనిత, లక్ష్మి, శివాని పాల్గొన్నారు.

చింతపల్లి : మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాల్లో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ లావణ్యకుమారి మాట్లాడుతూ ఐదేళ్లలోపు పిల్లలను తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలన్నారు. అంగన్‌వాడీల ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెరువు భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవు


మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీనివాస్‌రావు

మిర్యాలగూడ : డివిజన్ పరిధిలో ఉన్న చెరువు భూములను ఎవరైనా ఆక్రమిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ శ్రీనివాస్‌రావు అన్నారు. శనివారం పట్టణంలోని కార్యాలయంలో రెవెన్యూ, ఐబీ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. డివిజన్ పరిధిలోని పలు చెరువుల భూములు అన్యాక్రాంతమైనట్లు ఫిర్యాదులు వస్తున్నందున ఆయా చెరువుల్లో సర్వే చేసి హద్దురాళ్లను పాతాలని అధికారులకు సూచించారు. ఆక్రమణలో ఉన్న స్థలాల్లో నిర్మాణాలు ఉంటే నోటీసులు అందజేయాలన్నారు. నోటీసులకు స్పందించని వారి కట్టడాలను తొలగించాలన్నారు. తిరిగి ఈనెల 26న నిర్వహించే సమావేశంలో చేపట్టిన చర్యలను వివరించాలన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ హరిబాబు, ఇరిగేషన్ డీఈ జనార్దన్, ఏఈ విజయలక్ష్మీలు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత


ఊట్లపల్లిలో మొక్క నాటుతున్న ఆర్డీఓ

మిర్యాలగూడ : ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఆర్డీఓ శ్రీనివాస్‌రావు అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలంలోని ఊట్లపల్లి గ్రామంలో మేధా ఫౌండేషన్, మెగా డిస్టెన్స్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీల ఆధ్వర్యంలో 2వేల మొక్కలను నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. చెట్లు నరకడం వల్ల భవిష్యత్ తరాల వారికి స్వచ్ఛమైన ఆక్సిజన్ దొరకదని, ప్రతి ఒక్కరూ తమవంతుగా బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలన్నారరు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిబాబు, మాజీ సర్పంచ్‌లు మేడ సురేందర్‌రెడ్డి, శ్రీను, హెచ్‌ఎం మంగ్యానాయక్, మిర్యాలగూడ బార్ అసోసియేషన్ లైబ్రరీ సెక్రటరీ రవినాయక్, మెగా డిస్టెన్స్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ డైరెక్టర్లు సీహెచ్.రవికుమార్, అంజి, మేధా ఫౌండేషన్ సభ్యులు వేణు, నాగరాజు, కిరణ్, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ రైతు వ్యవస్థ పునరుద్ధరించాలి

- సీఎంకు ఆదర్శ రైతుల వినతి

మిర్యాలగూడ టౌన్ : ఆదర్శ రైతు వ్యవస్థను తిరిగి పునరుద్ధరించాలని కోరుతూ హైదరాబాద్‌లో ముఖ్యమంత్రిని కలిసి వినతి ప్రతం అందజేశారు. శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బీసీ సంఘం యూత్ రాష్ట్ర కార్యదర్శి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఆదర్శ రైతులు కలిసి శాలువా తో ఘనంగా సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం ఆదర్శ రైతుల వ్యవస్థను తిరిగి పునరుద్ధరించాలని సీఎంను కోరారు. ఈ విషయం సీఎం సానుకులంగా స్పందించి మంత్రి వర్గంలో చర్చిస్తామని చెప్పినట్లు ఆదర్శ రైతులు తెలిపారు. సీఎంను కలిసిన వారిలో ఆదర్శ రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అహ్మద్ షబీర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కందగట్ల సైదులు,. సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మారిశెట్టి నర్సింహ్మారావు, రామకృష్ణ, కాతోజు భిక్షమాచారి తదితరులు ఉన్నారు.


సీఎం రేవంత్‌రెడ్డికి సమస్యను వివరిస్తున్న ఆదర్శ రైతులు

ఉపాధ్యాయులపైనే విద్యార్థి భవిష్యత్


మాట్లాడుతున్న ఎంఈఓ బాలాజీనాయక్

మిర్యాలగూడ : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు సహకరించాలని హెచ్‌ఎం డి.ధర్మానాయక్ అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపేందర్, ముంతాజ్, కొర్ర కృష్ణకాంత్‌నాయక్, తావుర్య, సంతోష్, అనిత జ్యోతి, ధనలక్ష్మీ, అశ్విని, స్పందన, వెంకట్‌రాం రెడ్డి, రాణి, వినోద, సుప్రజ, సీమా, నస్రీన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తు ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందని ప్రధానోపాధ్యాయుడు ఎ.కరుణాకర్‌రావు అన్నారు. శనివారం పట్టణంలోని బకల్‌వాడీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పేరెంట్స్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, జియావుద్దీన్, సైదులు, ఉదయ,రాంబాయమ్మ, గిరిజ, సంధ్య, వార్డెన్ మురళీ, సీఆర్‌పీ నాగేందర్ పాల్గొన్నారు.

దామరచర్లలో..

దామరచర్ల మండలంలోని కల్లేపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంఈఓ బాలాజీనాయక్ హాజరై మాట్లాడారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాలోతు జనార్దన్, మాజీ ఎంపీటీసీ ధీరావత్ శారదాపాచ్చునాయక్, వాగ్యానాయక్, శ్రీనునాయక్, ఇన్‌చార్జి హెచ్‌ఎం శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

కొండమల్లేపల్లి : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని అందుకగుణంగా కష్టపడి చదవాలని కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఆర్.నాగేశ్వర్‌రావు సూచించారు. శనివారం పాఠశాలలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్దన్‌రెడ్డి, నిర్మల, బాలాజీ, జానునాయక్ తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో ఉపాధ్యాయులు పాత్ర ఎనలేనిది


ఉపాధ్యాయిలను సన్మానిస్తున్న గ్రామస్తులు

తిరుమలగిరి(నాగార్జునసాగర్): సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని,వారి కృషితోనే విద్యార్థులు విద్యావంతులుగా బావి భారత పౌరులుగా ఎదుగుతున్నారని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాణావత్ బాబురావు నాయక్, ఏకె ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని శిల్గాపురం ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం కట్టెబోయిన సైదులు, అకవరపు శివప్రసాద్, శిరీష బదిలీ కాగా వారిని శనివారం పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు శాలువాల, పూలమాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తరిరాము, ఎన్‌ఎస్‌ఓ కొనమంచిలి శ్రీనివాస్, పల్‌రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ రాంరెడ్డి, ముత్తయ్య, ఉపాధ్యాయులు సైదులు, వీరాసింగ్ పాల్గొన్నారు.

పేదలకు అండగా ఎర్రజెండా


మాట్లాడుతున్న సీపీఐ మండల కార్యదర్శి సయ్యద్

మిర్యాలగూడ అర్బన్ : ఎర్రజెండా మాత్రమే పేదలకు అండగా ఉంటుందని సీపీఐ మండల కార్యదర్శి ఎండి.సయ్యద్ అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలు సమగ్రంగా జరిగినప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మన్నలు పొందుతుందన్నారు. మండల వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆదివారం పార్టీ కార్యాలంలో నిర్వహించే సమావేశంలో చర్చించి భవిష్యత్ పోరాట కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఆదివారం నిర్వహించే సమావేశానికి ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు బంటువెంకటేశ్వర్లు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాకులు వల్లపట్ల వెంకన్న రాజేశ్వరి ఉన్నారు.

ఎస్‌ఎల్‌బీసీ, డిండి లిఫ్ట్ పనులు పూర్తిచేయాలి


మాట్లాడుతున్న నర్సింహ్మారెడ్డి

దేవరకొండ : ఎస్‌ఎల్‌బీసీ, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని పల్లా పర్వత్‌రెడ్డి భవన్‌లో నిర్వహించిన సీపీఐ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఉమ్మడి జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టును చేపట్టిందని ఆయన ఆరోపించారు. వైఎస్.రాజశేఖరరెడ్డి హయాంలో టన్నెల్ పనులు పూర్తి దశలో ఉండగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం 10ఏళ్ల పాలనలో పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన విమర్శించారు. నీలా వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రామస్వామి, ఆంజనేయులు, వెంకట్రాములు, బుచ్చయ్య, నగేష్, ఎండీ మైనొద్దీన్, మల్లేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రైతుల అభిప్రాయల సేకరణ

చింతపల్లి : మండల పరిధిలోని పోలేపల్లి రాంనగర్ గ్రామంలో రుణమాఫీ అయిన వారి నుంచి దేవరకొండ ఏడీఏ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో అభిప్రాయాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో రైతులు రుణమాఫీకి సంబంధించిన వివరాల కోసం వ్యవసాయ అధికారులను సంప్రదించాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీలో అర్హులైన వారి అభిప్రాయాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. రుణమాఫీకి సంబంధించిన ఫిర్యాదులను సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజావాణి ద్వారా అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రావణకుమారి, ఏఈఓ శ్రీలత పాల్గొన్నారు.

భూములకు పట్టాలు ఇవ్వాలి


కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న గిరిజనులు

అడవిదేవులపల్లి : మండలంలో పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ భూములకు పట్టాలను మంజూరు చేయాలని డీసీసీ అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో కలెక్టర్ నారాయణరెడ్డిని శనివారం కలిసి వినతి పత్రం అందజేశారు. అక్టోబరు 1వ తేదీ నుంచి మండల వ్యాప్తంగా ప్రభుత్వ భూములపై సర్వే నిర్వహించి కబ్జాలో ఉన్నవారికి అక్కడే పట్టాలను మంజూరు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు డీసీసీ అధ్యక్షులు శంకర్‌నాయక్ తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో బాలునాయక్, కోర్ర అశోక్‌నాయక్, సూర్యనాయక్, హనుమంతు, భగ్గ నాయక్, మాలు, బాలు, మాన్య, ఉమ్లు తదితరులు పాల్గొన్నారు.

గురుపౌర్ణమికి సాయి మందిరం ముస్తాబు


ఉత్సవాలకు ముస్తాబైన షిర్డీసాయి మందిరం

హాలియా : షిర్డీ సాయి సేవా సమితి హాలియా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించనున్న గురుపౌర్ణమి ఉత్సవాలకు ఆలయాన్ని ముస్తాబు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ తెలప్రోలు శేఖర్, ప్రధాన కార్యదర్శి బానోతు సక్రునాయక్ శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. గురుపౌర్ణమి ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని రంగులతో తీర్చిదిద్ది చలువ పందిళ్లను ఏర్పాటు చేశామని, ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. గురుపౌర్ణమి ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయల కమిటీ కోశాధికారి మిట్టపల్లి శివకుమార్, ఆలయ ధర్మకర్త మిట్టపల్లి సుబ్బారావు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

వీఓఏల సమస్యలు పరిష్కరించాలని వినతి


ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న వీఓఏలు

దేవరకొండ : వీఓఏ(విలేజ్ ఆర్గనైజేషన్ అసిల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వీఓఏలు మాట్లాడుతూ ఐకేపీలో పనిచేస్తున్న వీఓఏలకు కనీస వేతనం ఇవ్వాలని, గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా వేతనాలు చెల్లించాలని కోరారు. ప్రతి గ్రామ సంఘానికి ల్యాప్‌టాప్, ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించాలన్నారు. వీఓఏలకు ప్రభుత్వం కనీస వేతనంగా రూ.26వేలు ఇవ్వాలని వినతిపత్రంలో కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో దేవరకొండ మండల వీఓఏలు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం


తిరుమలగిరి (సాగర్) : ఆర్థిక సాయం అందజేస్తున్న పాండురంగారెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండలంలోని బోయగూడెం గ్రామానికి చెందిన కొనతం అంజమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి శనివారం వారి నివాసానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేసి ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, నాగేండ్ల కృష్ణారెడ్డి, కత్తి లింగారెడ్డి, శివానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి (మాడుగులపల్లి) : మాడుగులపల్లి మండల కేంద్రానికి చెందిన మాడుగుల చంద్రమౌళి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ విషయాన్ని స్థానిక జెడ్పీటీసీ పుల్లెంల సైదులు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన మంత్రి రూ.50వేలను మృతుడి కుటుంబానికి సైదులు ద్వారా అందజేశారు.శారు. మృతుడి పిల్లల చదువులకు అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎరుకల వెంకన్న, అర్రూరి నరేష్, కంకణాల నాగిరెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకటేష్, శ్రీను, ఎల్లయ్య, జానకిరాములు, కోటేష్ పాల్గొన్నారు.

స్కీం వర్కర్ల వేతనాలు పెంచే వరకు పోరాటం

మిర్యాలగూడ : స్కీం వర్కర్ల వేతనాలు పెంచే వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మల్లు గౌతమ్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆశలు, అంగన్‌వాడీలు, మధ్యాహ్న భోజన కార్మికులు, వీఓఏలు, ఆర్‌పీలు, జాతీయ ఆరోగ్య కార్యకర్తలకు కనీస వేతనం రూ.26వేలు అందించాలన్నారు. పీఎఫ్, ఈఎస్‌ఐతోపాటు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో బావండ్ల పాండు, ఎండీ అంజాద్, బాషా, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.